# పనిష్మెంట్

## జగన్‌మిత్ర



**జీపు మెల్లగా టాప్‌గేర్లోకి వచ్చింది. అతి కష్టంగా ఉంది జగ్గారావుకు. మొహానికీ, చేతులకూ చెమటలు పట్టేశాయి! అవసరం లేకపోయినా, గేరు మార్చడం, హారన్ ప్రయోగించటం. కాళ్ళు క్లచ్, బ్రేక్, ఏక్సిలెటర్ పెడల్స్‌పై కంగారు పడటం. అంతా ఓ అర్థ కిలోమీటర్ లోపునే....**

"నాన్నా!"

"ఏం రా?"

"నిన్నే రమ్మంటున్నాడు, ఆ క్లర్కు గాడు."

"అదే వొద్దన్నాను ప్రతీవాళ్ళనూ, ఎందుకంత తక్కువచేసి మాట్లాడుతావు? నీ మొహమూ, మాట చూసే, నిన్ను అతను తగిలేసేమంటాడు."

"ఎవడ్నో అంటే.... నీకెందుకంత...."

"సంస్కారం లేని పశువు."

"మీకే పుట్టా"....

"చప్ నోర్ముయ్ పళ్ళు రాలగొట్టాల్రా"

"ఊరుకో.... ఆడికి పల్లు రాలగొట్టైస్తే ఎలాగా? ఇంటర్‌యూ కెల్తాడు. పల్లు లేకపోతే, మిడకల్లో"....

"ఆగాగు. మిడకలూ కాదు పిడకలూ కాదు మెడికల్! అసలు నువు పూరించొద్దు వాడన్నదీ నిజమే! నీ సంస్కారం. నా రూపం కలిపి ముద్దజేస్తేనే, వాడిలా మొద్దులా తయారయ్యాడు"

"నాన్నా!"

"నువ్వూరుకోరా.... ఏటీ? అద్నలా మొద్దు మొద్దంటావూ? ఆడికేం తక్కువటా?"

"ఆఁ అదే.... ఆ పొగరే వాడ్నీ స్థితికీడ్చింది. నువు. ఎక్కువగా మాట్లాడకు మరి.. వారే! నువు నాయుడు గారింటికెళ్ళి.... వొద్దులే వొద్దు. వెళ్తే సవ్యంగా వస్తావా? ఆఁ.... నువ్వసలే రావణుల్లాంటోడివి! వాళ్ళ సీత.... ఆ పిల్లన్నువు ఏమన్నా.... నాకున్న ఈ కాస్త పరువూ, గంగలో.... నువు రెస్టు తీసుకో.... నేనే వెళ్తాను"

"ఒకటే వస!"

"ఏంటీ?"

"అబ్బబ్బ! ఒకటే ఉక్క! ఈ కొంపలో, ఫేను కూడా ఏడవలేదు."

"ఆఁ.... ఆఁ.... తగ్గు తగ్గు ఏసీలో పుట్టావురా!! ఎండాకాలం ఉక్కగా ఉండక?"....

"ఏమో? ఆడికీ దినములూ, గ్రహములూ తిరిగి, క్రమ మార్గములోనికి దారిమళ్లితే.... ఆడూ పుడతాడు వేసీలో!"

"ప్రియా! గ్రహములను "హైజాక్" చెయ్యరాదా.... ఆఁ.... దినములు గడుస్తూ. గ్రహములు తిరుగుతున్నా, వీడికీ, వాటికీ సంబంధము లేదు ప్రియా.... మనము చేసే పనులను బట్టే, ఫలితములు ఉండును. దేనినో గ్రుడ్డిగా నమ్ముకుంటూ"

"వారే బాబూ! నువ్వింట్లోఉంటే ఇంతే.. వేసీ హాల్లోకి, దేవదాసు మళ్లీ పుట్టాడు, మళ్లీ వొచ్చిందన్నావు. వెళ్లి రారా. ఎండదెబ్బ తగల్దు!"

"ఆఁ! సుకుమారుడు, కందిపోవటానికి?! వాడు పూర్తిగా చెడ్డాడు. అందుక్కారణం, సగం నువ్వే!"

"మిగతా సగం నువ్వేగా!!"

* * *

"నాయుడుగారూ! నమస్కారమండీ!"

"నువ్వటోయ్.. రారా.... ఎక్కడ్నించీ?"

"ఎంప్లాయ్మెంటాఫీసు కెళ్ళానండీ."

"ఏమంటాడూ?"

"అవుద్దటండీ. కాకపోతే, మరీ ఎక్కువడిగాడు."

"ఎక్కువే అనుకో.... ఆఁ.... అరె అలా కూర్చోవోయ్.

పర్లేదు కూర్చో.... మీలాటి వాడి కేసుకు, ఈ డబ్బు ఫర్లేదోయ్ ఇవ్వొచ్చును"

"రెండ్రోజుల్లో ఇవ్వాలటండీ."

"తప్పదు ఇవ్వాలి! పని జరగాలిగా!"

"సరే అనుకోండి.... మరీ అంత సొమ్ము....!"

"ఓ అదా?.... నేనున్నాన్లేవయ్యా"

"చాలా పెరిగిపోయింది బాబూ"

"పెరగనివ్వవయ్యా మీవాడు స్థిరపడగానే,

తీరుద్దువుగానీ....ఆఁ...."
........"

"ఏవఁయ్యా ఆలోచిస్తున్నావా ! అసలూ... ఈ లంచం ఎక్కువ అనుకోకు ఆఫీసరు, మీవాడి పేరు వంపటానికి మొదట ఒప్పుకో లేదు నా మొహం జూసి కాదన్లేక ఏదోయ్. నువ్వే ఆలోచించు ఆఁ ఫ్రెష్ రిజిస్ట్రేషనూ




ఆ లైసెన్సూ. ఇంచుమించుగా అలాటిదే బాగా వెనక్కు నెట్టాలట ! అయినా....మీరు చెప్పారు కాబట్టి అంటూ, ఏదో చెప్పుకొచ్చా డనుకో—

నాకో డౌటూ—మీ వాడ్ని మరోదాటో ప్రైవేటు చెయ్యేక పోయావూ ?"

"బాబూ ! ఇంటి విషయాల్ని, అందరితో చెప్పుకుంటే. చులకనౌతాం తప్ప. సానుభూతీ, సహాయం దొరకదని తెల్సి"....

"నీ సంగతి నాకు తెలియదటయ్యా ?"

"వాడ్ని గురించి ఎంత శ్రమ పడ్డానంకి. ఉన్న ఆ కాస్త అమ్మేనాసరే, వాడ్నో మంచి ఉద్యోగస్థుడ్ని చేద్దామనుకున్నానండి. కాని, వాడి అభిరుచులూ, అభిప్రాయాలు వేరండీ."

అదేం బోమరి—వాడ్ని స్కూల్లో జాయిన్చేసేటపుడు. వయసు తక్కువ. చిన్న వయసులోనే, పెద్ద చదువులు చదువుతాడనే ఆశతో, చేర్పించాను మధ్యలో బడి మానేసి, మొండికెత్తాడు పేరు మారిపించి, వయసు పెంచి, రాత్రిందివళ్ళుగా, ఓ నెల నేనూ కష్టపడితే, వాడు ఆరో తరగతి ఎంట్రన్స్. 'అలా' పాసయ్యాడు అప్పటికి, ఏడో తరగతి

పబ్లిక్ రాలేదు. గాబట్టి, సరిపోయింది లేక పోతే, అది మరోగండం. పది పాసయ్యే వరకూ, వాడితో బాటు నేనూ, చదివినట్టుంటే తప్ప, వాడు చదివేవాడు కాదు"

"మీ వాడు గొప్ప జాతకుడ్లా ఉన్నాడోయ్" నాయుడుగారి నవ్వుకు, పొట్ట ఊగలేక పోతోంది.

"జాతకఁవా ? పాడా ? వాడి పొగరండీ.... పనికొస్తాడని ఇంటర్లో తగలేస్తే, డబ్బూ తగలడింది, టైమూ తగలడింది కడకు టి.సి. తీసుకోవటానికి, ఎన్ని ఇబ్బందులని....ఆ వయసుకే వాడికి అమ్మాయిలు !!"

"వయసు కదటయ్యా !" మళ్లా నవ్వు.

"నిజఁవేనండి కాని, మాబోటి ఇళ్ళకు, వయసనేది, కాస్త లేటుగా వస్తేనే మంచిదని, నా అభిప్రాయం బాబు"

"యస్వనంగొప్పా. బీదా చూడదుకిదయ్యా"

"ఒప్పుకున్నాను బాబు.... కాని సమస్యలు మర్చిపోతే ఎలాగండీ?"

"సరేనయ్యా! పెదవారి పడుతున్నాడని తెల్సి. ఊరుకుంటే.... కన్నందుకు నీ బాజ్జె తేటయ్యా?"

"చదువిలా తగలడిందని ఐ టి ఐ సీటుకు పెటిద్దామనుకుంటే.... ఆటైముకే వాడు గోవా టూరు ... టూరెళ్ళాడండీ. సొమ్ము తస్కరించి! అట్నుంచి వచ్చి. వాళ్ళమ్మతో అన్నాడటా— అక్కడ బీరు కారు చౌకని!! అదండీ వాడి అంతరంగం! ఆతర్వాత. ఎంప్లాయ్‌మెంటు రిజిస్ట్రేషన్. చేయించమన్నాను నేనూ నసా న్నాను వందసార్లైనా తిటుంటాను. ఊఁహూఁ చిన్నోళ్ళా. చితకోడా? ప్రతిసారీ కొట్టటానికీ కోప్పట్టానికీనూ .... నయసొచ్చింది. మీరన్నట్టుగా, కాని.... జ్ఞాపకం రాలేదు."

"అలాటివార్ని. నచ్చజెప్పి మెల్లగా మార్చాలయ్యా!

"ఎంతకనండీ? చెప్పి చెప్పి విసుగె తినా.. వాడి ధోరణి వాడిదే ...చివరికి టేక్సీ తోల్తాను. కొనూ అన్నాడు ఉద్యోగం చెయ్యనన్నాడు. ఆఖరికి. వాళ్ళమ్మ సాయంతో. ఈ ఉజ్జోగానికి వొప్పించగలిగాను లేకపోతే. నాతాహతుకూ.. టాక్సీ కొండానికీ...."

"బావుందయ్యా మీవాడి బాల్యం.... ఆఁ!"

"నిజానికి. పరిపూర్ణత లేనివాడ్ని డ్రైవరుగా పంపితే. ఎన్ని అనర్థాలు జరుగుతాయో ఏమో? బాగా నడిపేవాడే నలుగుర్ని చంపి. మరీ ఛస్తున్న ఈ స్పీడు రోజుల్లో. వీడెలా చేస్తాడో ఈడ్రైవింగ్? నాకిష్టంలేదు .... నేర్చుకోరా అంటే. ఆ టీపును అలాచేశాడు"

"మెల్లగా వస్తాడ్లే దార్లోకి .... కన్నాక తప్పదుగా"

"అదేనండి .... ఆ కడుపుతీపి వల్ల నే.... నా అభిప్రాయాలకు విరుద్ధంగా. ఇలా పెడ దోవలు పడుతూ"....

"డాడీ"

"వీడ్నోదార్లో పెట్టాలనే, తాపత్రయం"

"డాడీ"

"సత్యం హైమైందోయ్. అమ్మాయి పిలుస్తోంది. మరి నువ్వెళ్ళు రెండ్రోజుల్లో. కాల్లెటర్పొస్తాయన్నాడు. నువు ముందుగా. రిక్రూట్‌మెంటాపీసర్ను కలువు. పనవుతుందిలే మనవాడే! రేపొస్తే లెటరూ. ఆ సొమ్మూ ఇస్తాను"

"ఋణపడిపోతున్నాను బాబూ!"

"తీర్చెయ్యాలోయ్" నవ్వు

* * *

"ఏఁవైందీ?"

"ఏఁవవుద్దీ? నిన్ను కన్నకర్మానికి. అందరి కాళ్ళు పట్టుకోవాల్సి వస్తున్నాదిరా"

"అంతేకదా!"

"వారె వారే! ఎంతమాటనేశావురా.... నాబాధ. నీకీజన్మకు అర్థంకాదేమో!"


"పోనీలెద్దూ.... ఇంతకీ ఏమైనదటా?"

"వీడికి నిజంగా డ్రైవింగొచ్చా అనడిగారు ఆ ఆఫీసరు"

"అన్నీ కరెక్ట్‌గా ఉంటే. వాడికెందుకు లంచం?"

"పోరంబోకులా మాట్లాడకురా"

"ఒరే.... కాసింత తగ్గుమూ... ఆ మాటకి నువ్వేం అన్నావూ?"






## టిఫిన్ బాక్స్

కొత్త కుంకుమ భరిణ కొనితెచ్చింది కోడలు పద్మ పిసినారి అత్తగారు పార్వతమ్మకి చూపించింది.

"ఈ కుంకుమ భరిణ కొత్త పెద్దదిగా కనిపిస్తోందే తల్లీ!" అంది అత్త పార్వతమ్మ.

"పోనీ ఇది ఇచ్చేసి చిన్నది కొని తెమ్మంటారా అత్తయ్యా...." అడిగింది కోడలు పద్మ

"వద్దులే.... మళ్ళీ ఏం ఇస్తావు. దీంలో రేపటినుంచీ ఆఫీసుకి టిఫిన్ తీసుకెళుతూ గాని...." అంది అత్త పార్వతమ్మ

—లున్

"ఏఁవంటాడూ .... నాగురించి లేనిపోని వన్నీ"

"చెప్పేద్దున్నారి ...కాని. చెప్పేనుగా. నిన్ను కన్న ఖర్మానికని... అందుకే. అన్నీ అబద్ధాలు చెప్పాను"

"మానేయాల్సింది వేనేం ఆ బోడి జాబ్‌కు ఎవరిచుట్టూ తారట్లాడ్డం లేదుగా... మీరేనా చుటూరా...."

"ఎందుకు అడ్నలా చెప్పగొడతావూ? నాయుడుగార్ని కల్లేకపోయావూ?"

"కలిశాను. అతను అతనితో చెప్పింతర్వాతనే. లంచానికి వొప్పుకున్నారు"

"వ్వాట్? బ్రైబింగుక్కూడా రెకా?"

"అవును బాబుగారిపేరు. అంతగా మారుమోగిపోయిండిగా ఈ పట్నంలో.... నీలాగే లంచం కట్టడానికి. చాలామంది రెడీగా ఉన్నారు. అయినా, ఏఫలంఁవూ ఆశించకుండా, నీలాంటోడికి. ప్రతిపనీ చెయ్యడానికి, వాళ్ళకేం పట్టిందనీ?"

"ఏట్నాన్నా మరీ అంత ఛీపుగా...."

"చేసిన పన్లలాంటివి.... గుమస్తాను పెట్టుకు రాయమన్నా నువు చేసిన అద్భుతాలన్నీ రాయటానికి, ఓరోజు పడుతుంది!"

"మగాడ్ని...."

"ఛప్"

"అవును మగాడు. కుర్రతనం ఏదో జరుగుతూ ఉంటాయి. అందులోనూ కో ఎడ్డికేసనాయె...."

"నోర్ముయ్ నోర్ముయ్ మగతనం అంటే. వెధవపన్లు చేయటానిక్కాదు నీకు అర్థంకాదు



మరణం

"ఎన్ని మందులు వాడినా ప్రయోజనం లేకపోయింది. ఆఖరికి మా ఆవిడ మరణించింది" దిగులుగా అన్నాడు గున్నాథం. రంగనాథంతో.

"అయ్యో పాపం! అలాగా! ఎప్పుడు?" అడిగాడు రంగనాథం

"మందు సీసాపైన ఎక్స్‌పైరీడేట్ వుంది చూడు. సరీగ్గా ఆ రోజునే చనిపోయింది..." ఆ సీసావంక కోపంగా చూస్తూ అన్నాడు గున్నాథం.

—లాన్

అంతా మౌఢ్యం"

"అంత ఇష్టం లేకపోయిన యెడల, ప్రయత్నాలు మానుకో....వాడి నొసటిరాత ఎలా ఉండునో!!"

"ఎలా ఉంటుందీ.... ఇలాగే. నేర్చుకుంటాడుకదా అని. అతను జీపు ఇప్పిస్తే. అతనికే నామం. వీడికేరాదు. అందులో నాని గాడికి. వీడి బోడి సహాయం! దాని మూతి పచ్చడైంది నేనిపుడు. పెడ్డచుట్టూ తిరగడం.. తిప్పరాజుగారిచేత తిట్లూనూ.... వెధవపుట్టుక!!"

"బోడి జీపులే పేద్ద! బ్రేకూ పడదు, గేరూ పడదు"

"సరే సరే.... ఏక్షణమున. ఈ ప్రపంచకమున ఏమిజరుగునో. ఎవరికి ఎఱుక? రండి కాలు కడుగుకుంటే..."

"ఈవిడగారు చూసొచ్చారు ప్రపంచకాన్ని! పట్టుమని పిఠాపురందాటి వెళ్ళేదు. ప్రపంచకం గురించి కబుర్లు పుస్తకజ్ఞానం శూన్యం" మనసు కుతకుతలాడుతోంది.

"రారా కొండా! ముద్ద చల్లారిపోతే. గొంతుదిగదంటావు కాళ్ళు కడుక్కోనవసరం లేదులే. మీ అమ్మ 'కాలు' అని మాత్రం అన్నట్టు గుర్తు ఒక్క చేకిడుగు చాలు రెండూ కడగటం కష్టం!

"ఏం ఎక్కిరించొద్దులే"

"వెక్కిరింపుకాదుగాని. వాడిని తొందరగా. ఎంప్లాయ్‌మెంటాఫీస్‌కు తోలేస్తే. ఏవో 'ఫార్మాలిటీస్' పూర్తిచెయ్యాలట."

* * *

"నమస్కారం సార్"

"ఎవరూ?"

"నాయుడుగారు పంపారండి"

"బాగున్నారా?"

"బాగానే వున్నారండి. ఇదిగోనండి తమరికి లెటరిచ్చారు"

బౌ బౌ బౌ

"ఒరే వెంకా! డాలీని ఆడించు. గొడవ చేస్తోంది"

"పేమదాండీ?"

"ఆఁ.... వీడీ నాయుగారి ఊరేనా? ఏకవచనం వయసులో చిన్నవాడయినా.

"చిత్తం"

"మరీ తీరిక లేనట్టు రాశారు నాయుడుగారు" నాయుడుగారు లక్షాధిపతి కదా! గౌరవం ఇవ్వాలి తప్పదు తప్పదని కాదు. లోకం తీరే అంత! డబ్బు హోదా పలుకుబడీ ఉంటే. చిన్నవాడికయినా మర్యాద వయసూ, మర్యాద ఉన్నా పై మూడూ.... ముఖ్యంగా, మొదటిది లేకపోతే పెద్దవాడైనా అమర్యాదే!

"అవునండి. ఈ కాస్త సహాయం చేస్తే మీ పేరు చెప్పుకుంటాం సార్"

"వాట్! నా గురించి అందరికీ చెప్తావా? నీకు బుద్ధుందా? ఆఁ!...."

"చిత్తం! ఆ ఉద్దేశంతో కాదండి మీ ఋణం తీర్చుకోలేనంటున్నాను సార్"

"అదేంకుదరదు తీర్చాలి పేరేంటన్నావ్"

"సత్యనండి"

"సత్యం నీకేమవుతాడు?"

"నేనే సత్యాన్నండి"

"అబ్బా! కెండిడేటెవరయ్యా?"

"నా కొడుకు సార్!"

"పేరు?"

"జగారావండి"

"అదేం పేరు? దుష్టయుగానికి ప్రతినిధా?"

"అవున్సార్! గొంతులోనే ఆగిపోయింది ఆఁహాఁహా! పేరులో ఏవుందండి? జగ్గారావు. నాగరాజు. దాసులాంటి పేర్లున్న వాళ్ళు కూడా మన నాగేశ్వర్రావు. రామారావుల్లా. మొదటే హీరోల్లా ఏక్ట్ చేసుంటే. వీళ్ళు కూడా హీరోలయిపోయేవారు పేర్లు కూడా పాపులరయిపోయేవి కానీ.... ఛాన్సు కొరక్క విలన్లయిపోయేసరికి. ఈ పేర్లంటే. ఒక రకమైన చెడ్డభిప్రాయం ఏర్పడిపోయింది పేరు బాగున్నంతమాత్రాన. కొందరి బుద్ధులు బాగుండవు కదు సార్!"

"మాటకారివే గాని.... ఎక్కువ మాట్లాడుతున్నావు.... కొడుకు కదా అన్నావు."

"కొడుకని కాదు గాన్సార్. బుద్ధిమంతుడండి" అబద్ధం.... కడుపుతీపి!

"........ ...."


"చూడూ రోజులు కష్టంగా ఉన్నాయి. నాయుడుగారి మనిషివి కాబట్టి. ట్రై చేస్తాను కాకపోతే... ఒరే వెంకా! ఇంట్లో ఎవరున్నార్రా?"

"అమ్మగారూ. అమ్మాయిగారూనండి. ఇప్పుడే. ప్రసాద్‌బాబు గారి పద్మగారొచ్చారండి"

"పద్మొచ్చిందా?" ఆనందం నయనులో ఉన్నాడాయె:

"సరే నువ్వెళ్ళు. పద్మను వుండమను వచ్చేస్తున్నాను"

"చూడు సత్యం. పను జరగాలంటే.... నీకూ తెల్సే ఉంటుంది"



"చిత్తం"

ప్రక్కనున్న కాగితం మీద, పెన్ను రాసిన అంకెలను, చూడమన్నట్టు చూశాడు.

"చదువావ్వా"

"చిత్తం"

"మొదట సగం వనయ్యాక సగం"

"అలాగేనండి"

డబ్బు—అదే నడిపిస్తోందీ లోకాన్ని మంచితనం, సహాయం అక్కడక్కడా ఉన్నా. దీనిదే పై చేయి డబ్బుండబట్టే నిన్నటి టైపిసుకు టైపు రాదు. కాని, కావల్సిన అన్ని సర్టిఫికెట్లు ఉన్నాయి పైగా బరువూ. రికమండేషన్! ఇంకేం కావాలి? 'మెరిట్'లు ఇళ్ళకు వెళ్ళిపోయాయి డిమెరిట్ టైప్‌మిషన్ ముందు తిష్ట వేసుక్కూర్చుంది మరి. ప్రభుత్వపు పనులు జరగటానికి. సంవత్సరాలు పడుతున్నాయంటే పట్టవా మరి??

* * *

"ఏంవబ్బాయ్ నీ పేరంటన్నావ్? తెలుసు అయినా నాటకం ఇంటర్వ్యూ బోర్డ్ మెంబర్ సామ్యూల్‌గారు అబ్జక్షన్ రైజ్ చేస్తే అతి కష్టంగా అతన్ని అడ్డు తొలగించి ఓకల్లో ఇతడిని సెలక్ట్ చేయించాడు.

"జగ్గారావ్"

"సరే... ప్రాక్టికల్‌కు రా"

"ప్రాక్టికలా? ఏం చెయ్యాలటా?"

అమర్యాద అయినా డబ్బు పారేశాడుగా.

"అదిగో ఆ జీపు తోలాలి"

"జీపా?!" గుండె వేగం పెరిగింది

"అలాగే"

జగ్గారావు డ్రైవింగ్ సీట్లో అతనిపక్కనే సామ్యూల్‌గారు ఆ ప్రక్కనే ఆఫీసరుగారు వెనుక సీట్లో ఓ మోటర్ మెకానిక్.

జగ్గారావు సెల్ఫ్ కొటాడు స్టార్టయింది గేరు వేశాడు ఆగిపోయింది. మరలా.... మరలా... నాలుగోసారి స్టార్టయి కదిలింది.

"మూడేళ్ళు జీపు తోలేనన్నావు?" సామ్యూల్‌గారు మరలా అడ్డం!

"మనం వున్నాం కదండీ.. ఫియర్ కాంప్లెక్షన్" చినిగిన గుడ్డపై అబద్ధపు అంగీ కప్పుతున్నాడు. ఆఫీసర్. లేకపోతే రావాల్సిన బేలన్స్...!

జీపు మెల్లగా టాప్‌గేర్లోకి వచ్చింది అతి కష్టంగా ఉంది జగ్గారావుకు మొహానికీ, చేతులకూ చెమటలు పట్టేశాయి! అవసరం లేకపోయినా, గేరు మార్చడం, హారన్ మ్రోగించడం. కాళ్ళు-క్లచ్, బ్రేక్, ఏక్సిలేటర్ పెడల్స్‌పై కంగారు పడటం అంతా ఓ అర్ధ కిలోమీటర్ లోపునే.... అతనికున్న అనుభవం ఎంత? పట్టుమని పదిరోజులు కూడా లేను.

రోడ్‌కు ఎడమవైపు ఓ బస్సాగి ఉంది ఎదురుగా ఓ బస్ వస్తోంది, స్పీడుగా. జగ్గారావు కలిగి ఉన్న అబద్ధపు అనుభవం, జీపును అదుపు చేయలేకపోతోంది ఒకటే కంగారు.

ఆఫీసరు ఏదో చెప్పబోతున్నాడు... అంతలో, అమ్మా! గావుకేకలు. నాలుగు గొంతులూ, ఆగిపోయాయి అక్కడికక్కడే!

* * *

డియర్ రీడర్!

ఆ నలుగుర్ని కావాలనే చంపేశాను.

మొదట—ఆ ఆఫీసరు చచ్చిపోవాలి ఇలాంటి ఆఫీసర్లు కోకొల్లలు వాళ్ళ కోరికలకు హద్దులుండవు. పోష్ టైపులో ఇళ్ళు. స్వంత ఊర్లలో ఆస్తులూ, కంట్రీ, కార్నర్స్‌లో బేంక్ అకౌంట్లూ, మందూ, మగువా, కార్లూ, కావలాదార్లూ.... ఇవన్నీ తీరాలంటే. వచ్చే, జీతం చాలదు. అందుకే, వెత్తురును జొరబడనివ్వకున్నా చీకటిని చిక్కబరుస్తుంటారీ దౌర్భాగ్యులు!

నిజంగా అర్హతలుండే అభ్యర్థులకు, అర్హతలు లేని అభ్యర్థుల వలన ఈ రకంగా ఎదురయ్యే ఇక్కట్లను, రూపుమాపటానికి, ఆ 'అర్హతకు. కనీసం మాట సహాయం చెయ్యరు అక్కడా, అక్కడా. సామ్యూల్ లాంటి ఆఫీసర్లు న్యాయానికి న్యాయం చెయ్యబోయినా ఇలాంటి నీచులవలన. న్యాయానికి అన్యాయం జరుగుతూనే ఉంది మంచయితేనేం చెడైతేనేం, వాళ్ళకు కావాల్సింది అందితే చాలు ఎలాంటి అభ్యర్థినైనా, అందలం ఎక్కించేస్తారు.

ఇలాంటి వెధవలున్నారు కాబట్టే. అర్హతలున్నవారు కూడా. అసమర్థులుగా చిత్రింపబడి ఆత్మహత్యలకూ. ఆకలి బాధలకూ గురవుతున్నారు

ఈ ఆఫీసర్లూ మనుషులే అనటం వలన, మామూలుగా చంపటానికి. మానవత్వం ఒప్పుకోదు. అందుకే ఏక్సిడెంటల్‌గా చంపేశాను హి డిసర్వ్స్ ఫరిట్!

—రెండోవాడు జగ్గారావు వీడు ఛస్తే. చాలామంది బ్రతికినట్లే లెఖ్ఖ వీడు బ్రతికి ఉంటే. ఎంత మంది చస్తారో చెప్పటం కష్టం! చూశారుగా—పోతూపోతూ. ఎంత మందిని తీసుకెళ్ళిపోయాడో అదీగాక. వీడి



ఏం చేస్తావు?

"కథల పోటీలో నీకు మొదటి బహుమతి వస్తే ఏం చేస్తావు?" అడిగాడు దివాకర్, సుధాకర్‌ని.

"నా పెనోతో ఊటీకి వెళతా...."

అన్నాడు సుధాకర్.


"రెండో బహుమతి వస్తే?"

"మా ఆవిడతో బెంగుళూరు వెళతా...."

"మూడో బహుమతి వస్తే?"

"మా అత్తగారిని రామేశ్వరం పంపిస్తా...."

—లిన్





లిబ్

"విమెన్ 'లిబ్'ను మీరు ఆదరిస్తారా?" అడిగాడు ప్రేమారావు రామారావుని

"లిబ్ (ఎల్. అయ్.బి)కి బదులు (ఎల్. అయ్ పి) లిప్ అయితే అభ్యంతరం లేదు...." అన్నాడు రామారావు

—లాన్

లాంటి సోమరీ. పొగరుబోతూ. చవటా. వ్యభిచారి. ప్రాడిసూ. వాడి హీ టూ డిసర్వ్స్ ఫర్ దిస్ పనిష్మెంట్!

సత్యం—కొడుకును మార్చటానికి చాలా ప్రయత్నించి విఫలుడై. కొడుకు అనే అభిమానం కొద్దీ తప్పుడు త్రోవలోనికి. మళ్ళి పోయాడు జగ్గారావు పెంపకంలోనూ. లోపం ఉంది తల్లి కూడా. కొడుకును పాడు చేసింది సత్యానికీ ఆదర్శాలున్నాయి. చాలా మందికి ఆచరణలో అవి చాలా కష్టం! 'తన' అనేసరికి సడలింపులు మామూలే!

లోకం తీరు తెల్సిన సత్యానికి. తను ముక్కుసూటిగా పోతే. కొడుకు భవిష్యత్. ఘోరంగా ఉంటుందనే భయంతో.... కొడుకు అనే మమకారంతో. ప్రజాద్రోహిగా మారిపోయాడు అయినా సింపతీ కొద్దీ. అతన్ని చంపలేకపోయాను. మారుతాడేమోనన్న ఆశతోను. అతని అభిప్రాయాలమీదా. మంచితనం మీదా. ఉన్న నమ్మకంతో!

అయినా చేసిన తప్పుకు శిక్షగా.... పుత్ర వియోగం చాలదా?

—పోతే. సామ్యూల్ గార్నీ మెకానిక్‌నూ. చంపేసినందుకు క్షమించండి మంచి పనులను ఇంప్లిమెంట్ చెయ్యడంలో. కొంత 'మంచి' మొదట్లో బాధపడుతుంది.

ఈ రెండు పాత్రలపై మీ సానుభూతి కాదు నాక్కావాల్సింది మొదటి రెండు పాత్రలపై. మీ 'అసహ్యం' పూర్తిగా పెరగాలనే. వీళ్ళిద్దర్నీ. చంపేయాల్సి వచ్చింది. మన్నించండి.


—రచయిత ✱


డా॥ పి. వి. కె. రావ్ B.A.
వైద్యవిద్వాన వైద్యాచార్య సెక్స్ స్పెషలిస్టు
వివాహము వాయిదా వేయనవసరములేదు



హస్తప్రయోగం. నరముల బలహీనత. శీఘ్రస్ఖలనం. ములకు ఆయుర్వేదచికిత్స పోస్టుద్వారా చికిత్స కలదు.
రావూస్ క్లినిక్.
టి. బి. రోడ్ 10 01.
ఫోన్ : 700. —తెనాలి



BWW-naa-81113-RS-1 TEL